


వాస్తవాలకు ప్రతిరూపం

NCS IDNO: E20E71

# జన సందేశం

JANASANDHESHAM/COM NEWS

సంపుటి : 4 సంచిక : 66 | 12-07-2025 | ఎడిటర్: పోశం నాగార్జున | పేజీలు - 6



## హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు పనిచేస్తున్నాయి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్:
అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చాక ప్రపంచం పూర్తిగా మారిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ తాజ్‌కృష్ణలో నిర్వహించిన అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అమెరికాతో తెలుగు ప్రజలకు స్నేహపూర్వక బంధం ఎంతో బలమైందన్నారు. అమెరికాలో తెలుగు భాష వేగంగా వృద్ధి చెందుతోందని చెప్పారు. హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. అమెరికా–తెలంగాణ మధ్య వాణిజ్య బంధాల మెరుగుదలకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు అమెరికన్ల మద్దతు కావాలని కోరారు.

# యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

- రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం
- బెదరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదవి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- ఢిల్లీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



న్యూఢిల్లీ,జూలై11:
హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు.



## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

### కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

తిరుమల,జూలై11:
టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.




## కల్తీకల్లు బాధితుల్లో కిడ్నీ పేషెంట్లు

- కిడ్నీలు పనిచేయని వారు 9మంది
- హెల్త్ బులిటెన్ విడుదల చేసిన నిమ్స్

హైదరాబాద్,జూలై11:
కల్తీకల్లు కారణంగా చికిత్స పొందుతున్న బాధితుల హెల్త్ బులిటెన్‌ను నిమ్స్ వైద్యులు విడుదల చేశారు. చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితులు సంఖ్య పెరుగుతోందని.. కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9 మందికి చేరిందని తెలిపారు.

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

- కేబినేట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత
- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక
- విమర్శలు గుప్పించిన మాజీమంత్రి



హైదరాబాద్,జూలై11:
కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

### - రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి



హైదరాబాద్,జులై 11:
బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు.

## బిసి రిజర్వ్రేషన్లతో నీకేం సంబంధం

- నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
- కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా



హైదరాబాద్,జులై 11:
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ–పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ ఏ పార్టీలోకి? ఆయనేమన్నారంటే?



హైదరాబాద్:
ఏ పార్టీలో చేరాలనే విషయంపై తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ లేదా కాంగ్రెస్ పార్టీలోకి తాను చేరుతున్నట్లు కొన్ని మీడియా ఛానళ్లలో ప్రచారం జరుగుతోందని.. అలాంటి తప్పుడు కథనాలను వ్యాప్తి చేయొద్దంటూ విజ్ఞప్తి చేసిన రాజాసింగ్.. కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడి తదుపరి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు.కాగా, రాజీనామాపై మరోసారి స్పందించిన రాజాసింగ్.. పదవి, అధికారం కోసం రాజీనామా చేయలేదన్నారు. హిందుత్వ భావజాలంతో ప్రజలకు సేవ చేయాలనే బీజేపీలోకి చేరానని తెలిపారు. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరును నిరసిస్తూ రాజాసింగ్ ఆ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన రాజీనామాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శుక్రవారం ఆమోదించారు.



## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్

హైదరాబాద్,జులై 11:
విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రసవాలు జరిగేలా చూడాలి....

- ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకి టెస్ట్ లు నిర్వహించాలి.....
- గతంలోలాగానే టి బి నియంత్రణలో రాష్ట్రంలోనే మొదటి స్థానం కొనసాగాలి.
- నేషనల్ హెల్త్ మిషన్ లోని ప్రోగ్రాం లపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై11**

ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రసవాలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు నేషనల్ హెల్త్ మిషన్ లోని ప్రోగ్రామ్స్ పై వైద్య అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జీ జీ హెచ్ నందు మాత్రమే కాకుండా కోదాడ, హుజూర్నగర్ ఏరియా హాస్పిటల్ లతో పాటు, పి హెచ్ సి ల నందు ప్రసవాలు జరిగేలా చూడాలని అలాగే ప్రతి హాస్పిటల్ లో సాధారణ ప్రసావాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.హాస్టల్ లో ఉండే విద్యార్థులకి రక్త హీనత టెస్టు నిర్వహించి ట్రీట్మెంట్ నిర్వహించాలని తెలిపారు.టి బి నియంత్రణ లో రాష్ట్రములోనే జిల్లా ప్రధమ స్థానం లో ఉందని ఈ సంవత్సరం కుడా అలాగే కొనసాగేలా ప్రజలకి అవగాహనా కల్పించి వారికి మెడిసెన్స్, పోషకాహారం అందించాలని సూచించారు.డెంగ్యూ కేసు లు ఇప్పటి వరకు నమోదు కాలేదని ముందస్తు జాగ్రత్తలో భాగంగా ప్రతి గ్రామంలో శానిటేషన్ పనులు చేయాలని అలాగే డైలీ ఫివర్ సర్వే నిర్వహించి నివేదికలు సమర్పించాలని సూచించారు.జి జి హెచ్ నందు వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని, బి పి, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి మందులు ఇవ్వాలని క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకి మెరుగైన వైద్య సేవలు ఇచ్చి వారికి మనోధైర్యం కల్పించాలని తెలిపారు.క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ ప్రకారం ప్రవేట్ హాస్పిటల్ చేసుకున్న ధరఖాస్తులు ఎన్ని వచ్చాయాన్ని,వాటిని ఎన్ని పరిష్కరించారని వివరాలు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిగిలినవి వేగంగా పరిశీలించాలని సూచించారు.ఈ సమావేశం లో డి ఎం హెచ్ ఓ డాక్టర్ పి చంద్రశేఖర్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు డాక్టర్ జయ మనోహరి, జి చంద్ర శేఖర్, ప్రోగ్రాం అధికారులు కోటి రత్నం, నాజియా, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సరస్వతీ పుత్రికకు ఆర్థిక సహాయం చేసిన చల్లా లక్ష్మీకాంత్



**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై11**

సూర్యాపేట జిల్లా కేంద్రము లోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో గుమస్తాగా పనిచేసిన జనార్ధన చారి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుమార్తె కన్నోజు సిరి చందన ప్రతిభా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది. చదువుకు భారం కావడంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ను సంప్రదించడముతో శుక్రవారం ఆయన కార్యాలయంలో రూ.5000/-ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలోనే ఆత్మసంతృప్తి కలుగుతుందని తెలుపుతూ, ఉన్నత చదువు లు చదివి వృద్ధి లోకి వచ్చిన తరువాత, తమ బాధ్యత గా కష్టం లో ఉన్న పేద వారికీ తమ వంతు సాయం చేయాలని కోరారు.

# పారదర్శకంగా లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపు......

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కంప్యూటర్ ర్యాండమైజేషన్ విధానం ద్వారా 67 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు
- చిరకాల కోరిక తీరినందున ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు
- యాతాలకుంట, రేజర్ల, పినపాకలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయించిన జిల్లా కలెక్టర్...



**ఖమ్మం,జనసందేశం,జూలై11:**

పారదర్శకంగా లబ్దిదారులకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ పద్ధతిలో డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయింపు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం యాతాలకుంట, రేజర్ల, పినపాక లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...మంత్రి ఆదేశాల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు అలాట్ మెంట్ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని అన్నారు. పైరవీలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ఇండ్ల కేటాయింపు జరిగిందని అన్నారు.67 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు కంప్యూటర్ ర్యాండమైజేషన్ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించామని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పట్టాలను త్వరలో సత్తుపల్లి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో, మంత్రి చేతుల మీదుగా అందిస్తామని అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గంలోని యాతాలకుంటలో 40, రేజర్లలో 20, పినపాకలో 7 మొత్తం 67 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను గ్రామసభ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు కంప్యూటర్ ర్యాండమైజేషన్ పద్ధతి ద్వారా ఇండ్లను కేటాయించామని అన్నారు. కంప్యూటర్ ర్యాండమైజేషన్ జాబితా గ్రామంలో ప్రదర్శిస్తామని, జిల్లా వెబ్ సైట్ లో కూడా పెట్టడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా యాతలకుంట లబ్ధిదారులు మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్లుగా కలగా ఉన్న సొంత ఇంటిని జిల్లా కలెక్టర్ వచ్చిన నెల రోజులలోనే సాకారం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేందర్ గౌడ్, మూడు గ్రామాల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మని అలేఖ్య కుటుంబానికి మంత్రి పొంగులేటి ఆత్మీయ భరోసా....

**కూసుమంచి, జనసందేశం, జులై 11......**



మండలంలోని పెరిక సింగారం గ్రామంలో ఇటీవల మరణించిన నిమ్మ ని అలేఖ్య కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ భరోసా ఆర్థిక సహాయాన్ని కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనం మధుసూదన్ రావు,ఏఎంసి డైరెక్టర్ తిప్పని సరోజిని రెడ్డి,మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, బొక్క ఇంద్రసేనారెడ్డి, పెద్దవీటి శ్రీనివాస రెడ్డి,చిమ్మటి నరసయ్య, వాసంశెట్టి మోహన్ రావు,దాసరి నారాయణ, వాసంశెట్టి సుగుణయ్య, బాదంశెట్టి శ్రీనివాసరావు, కుంచాల గోవర్ధన్, ఎస్ కే మీరా, మంగమ్మ,గడ్డం నాగేశ్వరరావు, సంద్ర ఉపేందర్, కందునూరి ఏడుకొండలు, కందునూరి లక్ష్మీనారాయణ, వాసంశెట్టి నాగేశ్వరరావు, ఈర్ల నరేష్, జ్యోతుల వీరబాబు, మైలవరపు ఎల్లయ్య, పెరిక వెంకటేశ్వర్లు, నిమ్మని వెంకన్న, సారంగి అప్పారావు, బత్తుల వెంకన్న, వాసంశెట్టి వెంకట రామమ్మ, నిమ్మని లక్ష్మి,పోతుల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం పట్ల హర్షం

**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై 11**

బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ఉంద్రుగొండ గిరిదుర్గం చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిరూపితమైందన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు.బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, నిమ్మల శ్రీనివాస్,తండు శ్రీనివాస్ గౌడ్, జ్యోతి కరుణాకర్,నేరెళ్ల మధు,ఫారూఖ్, పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్,యాట వెంకన్న,శ్రీధర్,ధర్మ తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42,/' శాతం రిజర్వేషన్ ఆర్మూర్ మార్కెట్ యార్డ్ నందు పాలాభిషేకం

**నిజామాబాద్, జన సందేశం జులై (11)**



ఈ రోజు ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్,బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ ఆధ్వర్యంలో బీసీలకు 42%శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపినందుకుగాను ఈ రోజు ఆర్మూర్ పట్టణంలో గల మార్కెట్ కమిటీ నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డి ,వినయ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించుకోవడం జరిగింది.రాహుల్ గాంధీ బారత్ జోడో యాత్ర ద్వారా దేశంలో జనాభాను బట్టి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ ఆలోచన ప్రకారం మన రాష్ట ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి బీసీ కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు 42%శాతం పెంచి నిన్న మంత్రి వర్గంలో ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు సామాజిక న్యాయం అనేది కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అయింది కావున బీసీ బిడ్డలంతా కాంగ్రెస్ పార్టీతో ఉండాలని కోరారు.రాహుల్ గాంధీ కి సీఎం రేవంత్ కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కి పొన్నం ప్రభాకర్ కి,సుదర్శన్ రెడ్డి కి పొద్దుటూరి వినయ్ రెడ్డి కి ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ రేగుల సత్యనారాయణ మున్సిపల్ వైస్ చైర్మన్ మునుభాయ్ భూపేందర్ గిరి, అభినవ్, పసుపుల నరేష్, ఫాయీమ్, అజ్జు, వాసు, పొచ్చన్న, కాంగ్రెస్ నాయకులు ,కార్య కర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.ద

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- విద్యార్థులు ప్రాథమిక పాఠశాల నుండే తెలుగు,ఇంగ్లీషులో పట్టు సాధించాలి.
- అంగన్వాడీ కేంద్రాలలో పరిశుభ్రత పాటించాలి.
- సూర్యాపేట మండలం బాలెంలలో ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యపేట జిల్లా జన సందేశం జూలై 11**

సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం బాలెంల పల్లె దవాఖాన ను తనిఖీ చేసి రికార్డు లను పరిశీలించారు ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు.వైద్య సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ప్రజలకి అందుబాటులో ఉండాలని అన్నారు.రక్త హీనతతో భాధపడుతున్న పేషెంట్స్ ఎంత మంది ఉన్నారు వాళ్ళ చికిత్స గురించి అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్ ఆవరణలోని వాటర్ ట్యాంక్ ని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా క్లీన్ చేయాల్సిందిగా గ్రామ కార్యదర్శిని అదేశించారు. వ్యాధి నిరోధక టీకాలు వేసే రోజు పేషెంట్స్ వచ్చినపుడు కూర్చోడానికి కూడా వీలు ఉండట్లేదు అని డాక్టర్ చెప్పగా వెంటనే వెయిటింగ్ షెడ్ నిర్మించాలని గ్రామ కార్యదర్శిని అదేశించారు ఇట్టి నివేదికను రెండు రోజులలో ఇవ్వాలని ఆదేశించారు. తదుపరి బాలెంల ప్రాథమిక పాఠశాల సందర్శించి సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి నాలుగవ తరగతి క్లాస్ లోకి వెళ్లి సుశాంత్ అనే విద్యార్థిని ఇంగ్లీష్, అనుష్క అనే బాలికను తెలుగు చదివించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచి తెలుగు, ఇంగ్లిష్ భాషలలో పట్టు సాధించాలన్నారు. టాయిలెట్స్ శుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ లేకుండా చూడాలని,నీరు నిల్వ ఉండే గుంటలను మట్టి పోయించాలని పంచాయతీ సెక్రెటరీని ఆదేశించారు.తదుపరి అంగన్వాడి కేంద్రం సందర్శించి సెంటర్లో ఎంత మంది పిల్లలు ఉన్నారు వారికి అందుతున్న మెనూ వివరాలు తెలుసుకున్నారు. తదుపరి పిల్లల చేత పదాలు చదివించారు కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ అంగన్వాడి కేంద్రంగా మార్చుటానికి ప్రతిపాదనలు పంపాలని టాయిలెట్స్ ఎత్తు పెంచుకోవాలని,వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయవలసిందిగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారి మణిరత్నం, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ నీరజలత, ఉపాధ్యాయులు రేణుక,ఎల్లమ్మ అంగన్వాడీ టీచర్ నాగమ్మ, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరాజు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ..

**ఖమ్మం, జనసందేశం, జులై 11:**



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ్ రెడ్డి భవన్ నందు సిడబ్ల్యుసి శాశ్వత ఆహ్వానితులు,మాజీ ఏఐసీసీ కార్యదర్శి, ఖమ్మం జిల్లా ఇంఛార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డి గారిని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి ..శాలువా తో సత్కరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం వివిధ అంశాలను వారి దృష్టికి తీసుకు వెళ్లగా అన్ని అంశాలపై వారు సానుకూలంగా స్పందిస్తూ వాటన్నిటిని పరిశీలిస్తామని హామీ ఇవ్వడం జరిగింది..వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు

# తుంగతుర్తి నియోజకవర్గంను ఎవరు ఊహించని విధంగా అభివృద్ధి చేస్తా

- స్వతంత్ర భారతదేశంలో సన్న బియ్యం పంపిణీని మించిన సంక్షేమ పథకం లేదు
- రేషన్ కార్డు ల జారీ నిరంతర ప్రక్రియ.
- జూలై 14 న జరిగే నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం కి వేలాదిగా తరలిరావాలి.
- రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పేదవారికి సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ ధ్యేయం
- రాష్ట్ర ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ సంక్షేమ శాఖ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్



**సూర్యాపేట జిల్లా జన సందేశం జూలై 11**
ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం తిరిమలగిరి నందు జూలై 14 న సి ఎం చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభోత్సవం చేసే సభ పై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్,ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లురు లక్ష్మణ్ కుమార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 100 సంవత్సరాలలో భారతదేశంలోని ఏ రాష్ట్రము చేయని బి సి కులగణన 1.04 లక్షల ఎన్యూమరేటర్ల ద్వారా సేకరించి విజయవంతం చేశామని ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేసి, బి సి లకి స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం అమలు కొరకు చట్టంతెచ్చామని, జూలై 10 న నిర్వహించిన క్యాబినెట్ సమావేశం లో బిసి లకి 42 శాతం స్థానిక సంస్థ ఎన్నికల్లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రజల కోరిక మేరకు ఎస్ సి వర్గీకరణ చేశామని బి సి కులగణన,ఎస్ సి వర్గీకరణ అనే రెండు క్యాబినెట్ సబ్ కమిటిలకి చైర్మన్ గా నేనే వ్యహరించానని తెలిపారు. జూలై 14 న 5 లక్షల కార్డులు నూతనంగా ఇవ్వబోతున్నామని,అదనంగా కుటుంబ సభ్యులని రేషన్ కార్డులలో చేర్చుతున్నామని 13000 కోట్ల రూపాయలు ద్వారా 3.10 కోట్ల మందికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి 95 లక్షల కుటుంబాలకి చెందిన పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టి ఆకలి తీర్చటం,అర్హులందరికీ రేషన్ కార్డుల ఇవ్వటం అనేవి నాకు చాలా సంతోషం, సంతృప్తి ని ఇచ్చాయని ఇలాంటి పేదవారికి ఆహార భద్రత కల్పించే సంక్షేమ పథకాలు స్వతంత్ర భారత దేశంలోనే లేవని తెలిపారు.గత పాలకులు ఉప ఎన్నికలు ఉన్నప్పుడే రేషన్ కార్డులు ఇచ్చారని కానీ మేము అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు.సన్న బియ్యం ద్వారా పేదల ఆకలి తీర్చేందుకు రైతులకి 500 బినస్ ఇచ్చి, మిలర్ల ద్వారా మర ఆడించి సన్న బియ్యం సేకరిస్తున్నామని గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం దుర్వినియోగం అయ్యాయని తెలిపారు.ఖరీఫ్, రభీ సీజనలలో 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించిభారతదేశం లోనే తెలంగాణ అగ్రగామిగా నిల్చిందని యాసంగి సీజన్ లో చివరి గింజ వరకు 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని అన్నారు. ధాన్యం సేకరణ,సన్న బియ్యం పంపిణీ,రేషన్ కార్డులు జారీ లాంటివి ప్రజలకి ఇచ్చి గ్రామీణ రైతులు బాగుండాలని తెలంగాణ సస్యాశ్యామలం అయ్యేలా ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.జూలై 14 న వీరులు పుట్టిన పోరాటాల గడ్డ తుంగతుర్తి గడ్డ నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు చేతులు మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసే బహిరంగ సభకి వేలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు.తుంగతుర్తి నియోజవర్గం బి యన్ ఆర్ లాంటి గొప్ప వీరులు జన్మించిన గడ్డ అని, తెలంగాణ సాయుధ పోరాటం లో భూమి, నీరు కోసం పోరాడిన వీరులెందరో పోరాడినారని అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని మీ ఎ మ్మెల్యే మందుల సామెల్ ప్రతి రోజు రోడ్లు, ఇంటిగ్రేటెడ్ స్కూల్, కాలేజీ లు,నీటి పారుదల ప్రాజెక్ట్ లు కొరకు నిరంతరం కృషి చేస్తున్నాడని గతంలో ఎన్నడూ లేని విధంగా కనివిని రీతిలో తుంగతుర్తి అభివృద్ధి చేసేందుకు నా వంతు సహాయం తప్పకుండ ఉంటుందని ఈ సందర్బంగా మంత్రి తెలిపారు.తదుపరి ఇంచార్జి మంత్రి అడ్లురు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత పాలకులు పేదల సంక్షేమం కోసం ఎ పథకం చేయలేదని, పేదవారికి నూతన రేషన్ కార్డులు ఇవ్వలేదని అన్నారు. కానీ ప్రజా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని జూలై 14 న మధ్యాహ్నం 3:00 గంటలకి జరిగే నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని అందరు సమన్వయము చేసుకుంటూ ఎవరు ఊహించని విధంగా విజయవంతం చేయాలని సూచించారు.

ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ బిసి లకి 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలుపుతూ జూలై 14 న నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమానికి 9 మండలాలు,2 మున్సిపాల్టీలు,154 గ్రామ పంచాయతీలనుండి 70,000 మంది తరలివచ్చి సభ ని విజయవంతం చేయాలని తెలిపారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ భారత దేశం లో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ లో అమలు జరుగుతుందని తెలిపారు. కృష్ణ, గోదావరి జలాలు గురించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిపిటి ద్వారా వివరించి గత పాలకుల వల్ల తెలంగాణ ప్రజలకి అర్ధం అయ్యేలా వివరించారాని అన్నారు. ఆనకట్టలు అనగానే కాటన్ దొర, కే ఎల్ ఆర్ పేర్లు గుర్తు వచ్చినట్టు పెట్టినట్టు ఎత్తి పోతల పథకాలు అనగానే రాబోయే రోజుల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరు గుర్తు ఉండేలా నిర్మిస్తున్నారని అన్నారు.ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేయాలని తెలిపారు.

రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ నాడు దేశ రక్షకుడిగా,తెలంగాణ సంరక్షడిగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిరంతరం పని చేస్తున్నాడని ఈ ప్రాంత కన్న బిడ్డగా పేదవారు ఆకలితో ఇబ్బంది పడుతున్నారని సన్నబియ్యం పంపిణి హుజూర్నగర్ నుండి రేషన్ కార్డుల తిరుమలగిరి నుండి ప్రారంభిస్తునందుకు మంత్రికి ధన్యవాదములు తెలిపారు.ఈ సమావేశం లో జిల్లా ఎస్పి కే నరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, డిఆర్డీఓ వివి అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డియస్ఓ మెహన్ బాబు, ఆర్డీఓ వేణు మాధవరావు, తహసీల్దార్ హరి ప్రసాద్, అధికారులు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ సాగుపై అవగాహన...

- ఏ వో రామడుగు వాణి..

**కూసుమంచి, జనసందేశం, జులై 11::.**
మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం పామాయిల్ సాగుతో ఇప్పటికే ఎదుర్కొంటున్న కూలీల కొరతను అధిగమించవచ్చని,కోతుల బెడద కూడా ఉండదని, ఒక ఎకరా వరి పండించడానికి సరిపడ నీటితో మూడు ఎకరాల పామ్ ఆయిల్ పంటను సాగు చేయవచ్చు అని, ఒకసారి మొక్కలు నాటితే 25 నుండి 30 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు.ఈ పంట ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుంటుందని చెప్పారు.మార్కెటింగ్ అవకాశాలు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పంట ప్రాముఖ్యతను సంతరించుకున్నందున ప్రభుత్వం మొక్కలపైన, డ్రిప్పు విధానంపై సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తుందని వివరించారు. అనంతరం నత్రజని ఎరువుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించారు. యూరియాను వాడవలసిన మోతాదు కంటే ఎక్కువగా వాడుతున్నారని, ఈ విధంగా చేయడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని , వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందన్నారు. పంటలు దిగుబడి పైన ప్రభావం చూపుతుందని చెప్పారు. సంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో



యూరియా వంటి ప్రత్యామ్నాయాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం జీవన ఎరువులు పై రైతులకు అవగాహన కల్పించారు. బాసర కరిగించే బ్యాక్టీరియా పనిచేసే విధానాన్ని వాడే విధానాన్ని గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్,రవీందర్, పంచాయతీ కార్యదర్శి రవిశంకర్, రైతులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో చేగొమ్మ గ్రామం......

- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి.....
- ఇబ్బంది పడుతున్న ప్రజలు.........
- సిపిఎం గ్రామ కార్యదర్శి ఉన్నం హరినాథ్ బాబు...






**ఖమ్మం,జనసందేశం,జులై 11:**
కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామం సమస్యల వలయంలో చిక్కుకొందని దీని ద్వారా గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామంలో ఏ రాజకీయ పార్టీ కూడా స్పందించకుండా మాకేంటి అన్న చందంగా వ్యవహారిస్తున్నార ని సిపిఎం గ్రామ కార్యదర్శి ఉన్నం హరినాధ బాబు శుక్రవారం పత్రికా ప్రకటనలో విమర్శించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాత్రం స్థానికంగా నిధులు లేవనే పేరుతో ఉత్సవ విగ్రహంగా రావడం,వెళ్లడం తప్పితే ఏ ప్రజా సమస్యలను పరిష్కరించిన దాఖలాలు లేనే లేవని ఆగ్రహించారు.గ్రామంలో వేలాది రూ. వెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని, అవి పని చేయక చాలా కాలం అయిందని అన్నారు. గ్రామంలో చిల్లర దొంగతనాలు చాలానే జరుగుతున్నాయని,ఇప్పుడు ఏకంగా పీర్ల సావిడిలో ఉన్న పీర్లు ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారని,దేవాలయంలో గుడి గంటలు కూడా మాయామయ్యాయని ఆవేదన చెందారు.ఈ విషయంపై అనేక మంది గ్రామస్థులు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకొని వెళ్లినా ఏ మాత్రం ఫలితం లేకుండా పోయిందని, కొద్ది మంది గ్రామస్థులు స్థానిక వాట్సాప్ గ్రూపులో ఈ విషయాన్నీ ప్రస్థావిస్తే నిధులు లేవని, సీసీ కెమెరా రిపేర్లకు 50 వేలకు పైగా ఖర్చు అవుతాయని, మీరు ఇస్తారా...? అంటూ తన స్థాయిని కూడా మరిచిపోయి గ్రామ పంచాయితీలో పని చేస్తున్న సామాన్య సిబ్బంది వారు ప్రశ్నలు సంధించడం

గమనార్హమని పేర్కొన్నారు.అనేక రోజుల తరబడి మంచి నీటి సరఫరా కావడం లేదని,ఒక వేళ అడపాదడప సరఫరా చేసిన నాలుగు బిందెలకు మించి రాని పరిస్థితి ఉందని,పారిశుధ్య సమస్య గ్రామంలో ఉందని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ వీధుల్లో తిప్పడం ఎప్పుడో బంద్ అయిందని ప్రజలు వాపోతున్నారు.అదే విధంగా అనేక వీధులలో విద్యుత్ దీపాలు వెలగడం లేదన్నారు.పంచాయతీ సిబ్బంది కూడా నిధులు లేమి సాకు చూపెట్టి విధులలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని ప్రజలు చర్చించుకొంటున్నట్లు చెప్పారు.చావుకు, పెండ్లికి ఒకటే మంత్రం అన్నట్టుగా అన్నింటికీ నిధులు లేవు, మేము ఏమి చేయలేమని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని,విధులు నిర్వహించేందుకు గ్రామంలో పారిశుధ్య కార్మికులు ఉన్నారనే సంగతే గ్రామస్థులు మరిచి పోయినట్లుందని ఎద్దేవా చేశారు.గత మార్చి నెల నుండి సర్పంచ్ లేక పోవడం,ప్రత్యేక అధికారి,గ్రామపంచాయతీ కార్యదర్శి చేతుల్లో స్థానిక పరిపాలన సాగడం, పైగా నిధులలో కోత పడటంతో కార్యదర్శి కి కలిసి వచ్చిన అవకాశంగా ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి నెలకొందని,ఇప్పటికైనా చేగొమ్మ గ్రామంలో ప్రజా సమస్యలు గుర్తించి, వాటిని పరిష్కరించి, కనీస అవసరాలు తీర్చాలని గ్రామస్థులు కోరుకోరుతున్నారని ఉన్న%శీ% హరినాథ్ బాబు సూచించారు.

# బీసీకు సువర్ణవకాశం..

**ధన్యవాదములు తెలిపిన లింగనబోయిన, పోశం.......**

ఖమ్మం,జనసందేశం,జులై11:
బీసీలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సువర్ణవకాశం కల్పించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రి వర్గానికి, కాంగ్రెస్ పార్టీ కి తెలంగాణ బీసీ సంఘం ఖమ్మం జిల్లా తరపున జిల్లా అధ్యక్షులు లింగనబోయిన శ్రీనివాస్, పాలేరు ఇంచార్జి పోశం నాగార్జున శుక్రవారం ఒక ప్రకటనలో ధన్యవాదములు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కులగనన చేయించి,42 శాతం రిజర్వేషన్ ను బీసీ లకు కల్పిస్తూ, శాసన సభలో తీర్మానం చేయించడం,కేంద్రానికి పంపడం హర్షించదగిన విషయమని అన్నారు.





కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయడంతో ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని రాష్ట్ర క్యాబినెట్ లో చర్చించటం శుభపరిణామమని వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బీసీ లు ప్రయోజనం పొందాలని ఆకాంక్షిస్తుస్తూ....మరోమారు రాష్ట్ర ప్రభుత్వానికి ఇరువురు ధన్యవాదములు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జీ చల్లా వంశీచందర్ రెడ్డికి ఘన సత్కారం..



**పాలేరు, జనసందేశం, జులై 11....**
.సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానిత సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జీ చల్లా వంశీచందర్ రెడ్డిని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో శుక్రవారం తిరుమలాయపాలెం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గురించి చర్చించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐక్యంగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం కు పైగా స్థానాలు సాధించాలని చల్లా ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి, మండల నాయకులు షేక్ కరీం, లింగన్న,షేక్ నజీర్,షేక్ నిషార్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక రేటు వసూలు చేస్తున్న క్రషర్లను మూసివేయండి





**– తాసిల్దార్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**
**– ఇందిరమ్మ గృహాలకు తక్కువ రేటుకు పోయకుంటే సీజ్ చేయండి అని అధికారులకు ఆదేశాలు జారి**
**– అధిక రేటుకు అమ్ముతున్న ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేయండి**
**– పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**జనసందేశం, జులై 11....**
కోట్లు సంపాదిస్తున్న స్టోన్ క్రష్ యజమానులు ఇందిరమ్మ గృహాలకు తక్కువ రేటుకు కంకర పోయకుంటే మీరు ఏం చేస్తున్నారంటూ తాసిల్దారుపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ అధ్యక్షతన జరిగిన ఇందిరమ్మ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గ్రామాల వారిగా మంజూరైన గృహాలు ఎన్ని ? పునాదుల వరకు లేచిన గృహాలు ఎన్ని ముగ్గుపోయని గృహాలు ఎన్ని వివరాలను పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత పర్వతగిరి రాజు స్టోన్ క్రషర్ యజమానులు అధిక రేటుకు కంకర పోస్తున్నారు ఈ విషయం స్థానిక తహసిల్దార్ కు ఎంపీడీవోకు చెప్పిన కూడా పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే స్టోన్ క్రషర్ యజమానులు అధిక రేటుకు కంకర పోస్తుంటే మా నాయకుడు చెప్పిన ఎందుకు పట్టించుకోవడం లేదంటూ స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ గృహాలకు తన్నుకు 550 కంటే ఒక్క రూపాయి ఎక్కువ కూడా ఇవ్వద్దని స్టోన్ క్రషర్ యజమానులు సహకరించకుంటే వాటిని సీజ్ చేయందని అధికారులు ఎమ్మెల్యే ఆదేశించారు. ఇసుక 4000 రూపాయలకు పేపర్ లోడ్ ట్రాక్టర్ పొయ్యాలని లేకుంటే ట్రాక్టర్లను మూసి వేయండి అని సీఐ సంతోష్ కు ఆదేశించారు. గ్రామాలకు సమీపంలో ఉన్న చెరువులు కుంటలో నుండి ఇంద్రమ్మ గృహ లబ్ధిదారులు 500 రూపాయలకే ట్రాక్టర్ మట్టిని తీసుకోవచ్చు అని ట్రాక్టర్ యజమానులు సహకరించాలన్నారు. లేనిపక్షంలో జెసిబి లను ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్లో పెట్టండి అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. పంచాయతీ కార్యదర్శులు పనిచేసే వారు అయితేనే ఇక్కడ ఉండండి నిర్లక్ష్యం చేస్తే జిల్లా దాటిస్తా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హెచ్చరిక. ఇందిరమ్మ కమిటీలతో కలిసి పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ గృహాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పనులు చేయాలని నిర్లక్ష్యం చేస్తే నేను సహించనన్నారు. ఇంద్రమ్మ గృహాలు బేస్మెంట్ పూర్తి కాగానే ప్రతి సోమవారం మీ అకౌంట్ లో పేమెంట్ పడుతుందన్నారు ఇంజనీరింగ్ అధికారులు కూడా పర్యవేక్షిస్తూ పనులను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ పెద్దాపురం సొసైటీ వైస్ చైర్మన్ అంబటి రాజస్వామి, మండల అధికార ప్రతినిధి గఫూర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, మాజీ సర్పంచ్లు మాజీ జడ్పిటిసి ఎంపీపీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.మొక్కలు నాటడం కాదు వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆత్మకూరు మండలంలో ప్రతి గ్రామంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులు అధికారులు తీసుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నీరు కారుస్తే సహించేది లేదన్నారు. గతంలో నాటిన మొక్కలు ఎన్ని ఇప్పుడు నాటే మొక్కలు ఎన్ని బ్రతికున్న మొక్కలు ఎన్ని పూర్తి వివరాలు తీసుకున్న తర్వాత మీతో మాట్లాడుతానని ఎమ్మెల్యే అన్నారు.

# బురదమయంగా మారిన రోడ్డు నడిచేది ఎలా

**– హామీలు ఇచ్చి రోడ్డు బాగు చేయడం మర్చిపోయిన నాయకులు**
**– తీవ్ర ఇబ్బంది పడుతున్న రాజీవ్ నగర్ గ్రామ ఆదివాసి ప్రజలు**





**జనసందేశం, జులై 11....**
వాంకిడి: కొమురం భీం జిల్లా, వాంకిడి మండల కేంద్రంలోని బంబార గ్రామ పంచాయతీ లోని రాజీవ్ నగర్ గ్రామానికి ప్రధాన రహదారి మొత్తం గుంతలు, బురదమయంతో ఉండడంతో రాజీవ్ నగర్ గ్రామ ఆదివాసి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నిత్యం ప్రజలు వాంకిడి మండలానికి వెళ్తుంటారు కానీ ఇలా గుంతలు, బురధమయంతో ఉండడంతో పాటు బైక్ లు, ఆటోలు, టాటా ఏసీ, బోలోరో లాంటి వాహనాలు రాక పోకలు నిలిచాయి దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రాజీవ్ నగర్ ఆదివాసీ ప్రజలు మాట్లాడుతూ మా ఊరి రోడ్డుకి పూర్తిగా మరమ్మత్తులు చేసి మెరుగైన సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎందరో నాయకులు మారిన రోడ్డు నిర్మాణం మాత్రం చేపట్టడం లేదని ఇకనైనా నాయకులు అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే మండలానికి సంబంధించిన పనులు ఏవైనా ఉంటే వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర పరిస్థితులలో అంబులెన్సులు రావడానికి కూడా ఇబ్బంది కలుగుతుంది. ఎన్నికలకు ముందు వచ్చిన నాయకులు ఓట్లు వేసుకొని మేము అధికారంలోకి వస్తే రోడ్డు భాగు చేస్తామని చెప్పిన వారే తప్ప అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకునే నాధుడే లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. మా ఊరి పాఠశాలకు ఉపాధ్యాయులు రావాలన్న కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇలాగైతే మ పిల్లల చదువులు ఎం కావాలి అని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా రాజీవ్ నగర్ గ్రామ ప్రజల ఇబ్బందులను పట్టించుకోని రోడ్డు బాగు చేయాలని రాజీవ్ నగర్ గ్రామస్తులు కోరుతున్నారు...
7

# మల్యాల లో ఘనంగా కేంద్ర హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**జనసందేశం, జులై 11....**
మల్యాల బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలోమల్యాల మండలలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో కేంద్ర మంత్రివర్యులు పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం తర్వాత బ్లాక్ చౌరస్తా వద్ద కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంపిణి చేశారుబీజేపీ మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ గారు ఒక సామాన్య కార్యకర్త నుండి జాతీయ స్థాయి నాయకునిగా మరియు కేంద్ర మంత్రిగా ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు, అనేక రకాల ప్రజా ఉద్యమాలు చేసి కింది స్థాయి నుండి వచ్చిన నాయకుడు అని అన్నారు, అలాగే కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్రమంత్రి గా ఎదిగిన అయన జీవితం, నేటి కార్యకర్తలకు, యువకులకు ఆదర్శమన్నారు, కష్టపడి పనిచేసే నిజాయితీ కలిగిన కార్యకర్తలకు కేవలం భారతీయ జనతా పార్టీలోనే గుర్తింపు ఉంటుందన్నారు, రాబోవు రోజుల్లో శ్రీ బండి సంజయ్ గారు ఆ అమ్మవారి ఆశీస్సులతో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. ఓబీసీ మధ్య జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. మాజీ ఎంపీటీసీ సంఘని రవి. బొట్ల ప్రసాద్. కిల్లేటి రమేష్. ముదుగంటి రాజు. కుడుదల రాజయ్య. పిల్లి రాజశేఖర్. కోలరాజు. లక్ష్మారెడ్డి. మైపాల్. కొక్కెర మల్లేశం యాదవ్. పొన్నం సాయి కుమార్. కటకం హర్షవర్ధన్. ముత్యాల మధు. నక్క ఆనందం. కొను శ్రీనివాస్. హరీష్. పొన్నగంటి గౌతం. పోరెడ్డి రంజిత్.



కోటి మధు. సంకుర్తి తిరుపతి. గుగ్గిళ్ళ గంగారం. బండారి రాజు. చిర్ర రాజశేఖర్. ఇంద్రపాల రాజశేఖర్. వంశీ. పంబాల గంగాధర్. సొనాకుల శ్రీనివాస్. నక్క ఆనందం. గడ్డం నడిపి మల్లేశం. గడ్డం చిన్న మల్లేశం. గడ్డం నాగరాజ్. భరత్. మామిడి నాగరాజు. నల్ల జీవన్. నవీన్. మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణికి హార్దిక శుభాకాంక్షలు

**జనసందేశం, జులై 11....**



ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన రేగ కళ్యాణికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ దేవాలయం వద్ద ములుగు మార్కెట్ కమిటి చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన రేగ కళ్యాణికి గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, మార్కెట్ కమిటి కార్యవర్గ సభ్యులు రసపుత్ సీతారాంనాయక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సదయ్య వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి పరామర్శించిన

**– డా.పగడాల కాళీ ప్రసాద్ రావు**



**జనసందేశం, జులై 11....**
పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండల్ మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు నాన్న బలవంతుల సదయ్య మరణించగా వారి భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు డా.పగడాల కాళీ ప్రసాద్ రావు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగాల్ల శ్రీకాంత్ రెడ్డి ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి మాజి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, మండల ఉపాధ్యక్షులు పూజారి రవి పిసాల సాంబయ్య ,మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్ మాజి సర్పంచ్ మానగని శంకర్ ,రాచర్ల నరేష్.బూత్ అధ్యక్షులు పోగుల యాదగిరి వేముల సురేష్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి ఎస్ఎఫ్ఐ

**– ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్**



**జనసందేశం, జులై 11....**
శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ స్కూల్ బిల్డింగ్ లో నాలుగు రూములు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి విద్యార్థులకు రూములు లేక ఇబ్బందులకు గురవుతున్నారు స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నూతన బిల్డింగ్ నిర్మించాలి అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి అన్నారు విద్యార్థులు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలన్నారు లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు బొక్కల పాటి సాల్మన్ రాజ్.మండల కార్యదర్శి అజయ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు బాసరకు మంత్రులు పర్యటన

**– అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రులు**



**జనసందేశం, జులై 11....**
నిర్మల్ జిల్లా:- బాసర పవిత్రమైన పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుంటున్న మంత్రివర్యులు. దేవదాయ శాఖ మంత్రివర్యులు. కొండ సురేఖ. శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు ధనసరి సీతక్క. కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక వెంకటస్వామి. అమ్మవారిని దర్శించుకుంటున్నారు. అనంతరం టిటిడి గదులని ప్రారంభిస్తారు అమ్మవారి టెంపుల్ పై కొన్ని సమస్యలు చర్చించబడును. మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్. పాల్గొంటున్నారు. నేడు ముధోల్ నియోజక వర్గం ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ముధోల్ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ .ఒక ప్రకటనలో తెలిపారు

# పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**జనసందేశం, జులై 11....**



దోమకొండ లోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తపరీక్షతోపాటు సీజన్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన అటువంటి జాగ్రత్తలను డాక్టర్లు సూచించారు. దోమకొండ బాలుర పాఠశాల విద్యార్థులను చిల్డ్రన్ డాక్టర్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ ఉన్నారు.

# దమ్మపేట జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మాక్ పోల్ ఎన్నికలు



**జనసందేశం, జూలై 11....**
దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ పోల్ ఎన్నికలు నిర్వహించారు. ముఖ్యంగా ఈ ఎన్నికలు ఎస్.పి.ఎల్, ఎ.ఎస్.పి.ఎల్, బాలికల ప్రతినిధి అనే మూడు కేటగిరీల పోటీలో భాగంగా ఎన్నికలు నిర్వహించారు. పోటీలో ఉండే వారితో చర్చా వేధిక పెట్టి, నామినేషన్ వేయుట, నామినేషన్ ఉపసంహరణ, గుర్తులు కేటాయించుట, బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ విధానం, కౌంటింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కౌంటింగ్ జరుగుతున్నప్పుడు ఓటింగ్ శాతం తెలియజేస్తూ విద్యార్థులకు ఎలక్షన్ పై పూర్తి అవగాహన కల్పించే విధంగా నిర్వహించారు. ఈ మాక్ పోల్ ఎన్నికలు లో పాఠశాల విద్యార్థులంతా ఓటు వేశారు. ఎస్.పి.ఎల్ గా కె. సిద్ధార్థ , ఎ.ఎస్.పి.ఎల్ గా ఎస్.కె జాన్ సూరజ్, బాలికల ప్రతినిధి గా ఎస్. మణి దీపిక లు ఎన్నుకోబడ్డారు. వీరితో సోమవారం ప్రమాణస్వీకారం చేసే కార్యక్రమం ఉంటుందని, మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించిన పాఠశాల సిబ్బందిని పర్యవేక్షణకు వచ్చిన అధికారులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట తహశీల్దార్ భగవాన్ రెడ్డి, ఎం.డి.ఓ రవీంద్ర రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయి కిషోర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు టి.ఉషారాణి, ఉపాధ్యాయులు కే. కొండలరావు, కే. మారేశ్వరరావు, సి.హెచ్ విజయ్ కుమార్, ఎ.ఎం.సి చైర్మన్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదాన సత్రంకు ఓ భక్తురాలు విరాళం

**- నిజామాబాదు కు చెందిన నిమ్మగడ్డ నిత్య**



**జనసందేశం, జూలై 11....**
నిర్మల్ :-జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి నిత్యాన్నదాన దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా అందించే అన్నదానం కొరకై ఓ విరాళాన్ని అందించారు.భక్తులకు ఉచితంగా అన్నదానం చేసేందుకు దాతగా ఓ కుటుంబం ముందుకు వచ్చారు. నిజామాబాద్ జిల్లా కు చెందిన నిమ్మగడ్డ నిత్య అనే భక్తురాలు అమ్మవారికి దర్శనానికి వచ్చి శ్రీ జ్ఞాన సరస్వతి నిత్య అన్నదాన సత్రం కు 25 వేల రూపాయల బ్యాంకు చెక్కును ఆలయ కార్యనిర్వణాధికారి. సుధాకర్ రెడ్డికి అందజేశారు. దాతలకు అమ్మవారి హారతి,తీర్థ ప్రసాదం అందజేసి శాలువాతో సత్కరించారు.వీరి వెంట ఆలయ స్థానాచార్యులు.ప్రవీణ్ పాటక్ ఉన్నారు.

# మొక్కలను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**- పల్లవి కిడ్స్ డైరెక్టర్ క్రాంతి కుమార్**




**జనసందేశం, జూలై 11....**
ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పల్లవి పాఠశాల డైరెక్టర్ క్రాంతికుమార్ అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ బ్రాంచ్ పల్లవి కిడ్స్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వనమహోత్సవ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ క్రాంతి కుమార్ సెంట్రల్ హెడ్ త్రివేణి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ప్రధానంగా పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మొక్కలు నాటడం కాకుండా వాటిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ క్రాంతి కుమార్, సెంట్రల్ హెడ్ త్రివేణి, ఇన్చార్జి మేడం రమాదేవి, ఉపాధ్యాయులు సాయి కృప,లలిత, భవ్య శ్రీ తోపాటు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమకారులు న్యాయవాద వృత్తిలోకి రావాలి

**- న్యాయవాద వృత్తిలోకి వస్తున్న ఉద్యమ శక్తులకు స్వాగతం**
**- హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ**

**జనసందేశం, జూలై 11....**
రాజ్యాంగంలో పొందుపరచిన సామాజికన్యాయం, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను కాపాడుకోవాలంటే సామాజిక ఉద్యమకారులు న్యాయవాద వృత్తిలోకి రావాలని హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అన్నారు. కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన ఐరబోయిన బిక్షపతి, అడ్లూరి పద్మ లకు శుక్రవారం హనుమకొండ కోర్టు బార్ హాలులో నెక్ బ్యాండ్ కట్టి న్యాయవాద వృత్తిలోకి స్వాగతిస్తూ ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం అమలు ద్వారానే సామాజిక న్యాయం జరిగి సమసమాజం ఏర్పడుతుందని, సామాజిక ఉద్యమాల్లో ఉన్నవారు న్యాయవాద వృత్తిలోకి వస్తె సమాజానికి




మేలు జరుగుతుందని అన్నారు. న్యాయవాదులకు రాజ్యాంగం పట్ల అవగాహనతో పాటు సామాజిక అవగాహన, సామాజిక చైతన్యంతో ఉండాలని అన్నారు. కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చిన ఐరబోయిన బిక్షపతి, అడ్లూరి పద్మలు క్రమశిక్షణతో వృత్తిలో రాణించాలని, సమాజంలోనున్న రుగ్మతలను రూపుమాపడంలో, మనుషుల మధ్యనున్న తగాదాలను, కక్షలను ప్రాథమిక స్థాయిలోనే పరిష్కరించి మొదటి న్యాయమూర్తులుగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సాయిని మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు, రాజ్యాంగంలో పొందుపరచిన విషయాలను సామాన్య ప్రజలకు తెలియజెప్పి చైతన్యం చేయడంలో న్యాయవాదులు ముందుండాలని విజ్ఞప్తి చేశారు. సకల అసమానతలు రూపుమాపి సమసమాజ నిర్మాణం కోసం వ్రాసుకున్న భారత రాజ్యాంగం పట్ల మెజార్టీ న్యాయవాదులకు అవగాహన లేదని, న్యాయవాద వృత్తికి సంబంధించిన అవగాహనతో పాటు సమాజానికి రాజ్యాంగానికి ఉన్న సంబంధాన్ని, రాజ్యాంగంలో పొందుపరచిన మానవ హక్కులను న్యాయవాదులు నిశితంగా అధ్యయనం చేయడమే కాకుండా రాజ్యాంగ అమలుకు ప్రజల భాగస్వామ్యంతో రాజ్యంపై ఒత్తిడి తేవాలని అన్నారు.కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ బార్ అసోసియేషన్ మహిళా సంయుక్త కార్యదర్శులు నాగేంద్ర, శశిరేఖ, న్యాయవాదులు ఆశీర్వాదం, బండి మొగిలి, ఉమ గౌడ్, జన్ను పద్మ, డాక్టర్ జిలకర శ్రీనివాస్, బి ఎస్ పాణి, దండు మోహన్, ఎగ్గడి సుందర్ రామ్, గుడిపాటి లక్ష్మీ, ఆరేపల్లి త్రివేణి, బండ రేష్మ, సుకన్య, మమత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ డిక్లరేషన్‌పై రామగుండంలో ఘనంగా పాలాభిషేకం





**- గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో జయజయహే పలికిన బీసీ నాయకులు**

**జనసందేశం, జూలై 11....**
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం బీసీ డిక్లరేషన్‌లో భాగంగా విద్యా, ఉపాధి, రాజకీయ, వ్యాపార రంగాలలో బీసీ వర్గాల వారికి 42% రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రకంగా తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పాలాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ గట్ల రమేష్ గారి అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.కార్యక్రమంలో బాణాసంచా పేల్చి, స్వీట్లను పంపిణీ చేస్తూ బీసీ వర్గానికి ఈ నిర్ణయం చైతన్యం తీసుకువస్తుందనే ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా బొంతల రాజేష్ గారు మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరిగే విధంగా మొదటిసారి ఒక సంకల్పబద్ధమైన ప్రభుత్వం పని చేస్తోంది. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో నిజమైన ప్రజాస్వామ్యం నెలకొంటోంది," అన్నారు.నాయకులు పెండ్యాల మహేష్, గట్ల రమేష్ గార్లు మాట్లాడుతూ "ఈ చారిత్రక నిర్ణయం వల్ల లక్షలాది బీసీల జీవితాల్లో వెలుగు మెరుగుతుంది. ఈ నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా రామగుండం ప్రజలకు ప్రతినిధులుగా మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగ స్వామి, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, ఎండీ. ముస్తఫా, పాతపెల్లి ఎల్లయ్య, దీటి బాలరాజు, బొమ్మక రాజేష్, కొమ్ము వేణు,అనుము రాములు, నజీమొద్దీన్, నాయిని ఓదెలు, కొప్పుల శంకర్, సింహాచలం, ధూళికట్ట సతీష్,గడ్డం శ్రీనివాస్, ఇండ్ల ఓదెలు,గౌస్, మోయిద్ సన్నీ, కొటం సతీష్, మెరుగు రాజేశం దొంతుల కిరణ్, డేవిడ్, మాదరవేన కిరణ్, మరియు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో హాజరై, తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు...

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మకం






**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**జనసందేశం, జూలై 11....**
"పాల్వంచ లో కొత్వాల నాయకత్వం లో సంబరాలు" తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం చరిత్రాత్మకం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలోబీసీ రిజర్వేషన్ ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించడాన్ని హర్షిస్తూ పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు జరిపారు. శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కృతజ్ఞతా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచిపెట్టారు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జూడో యాత్ర సందర్భంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని హామీ ఇచ్చారని, దాని ప్రకారమే ప్రభుత్వం ఆర్డినెన్స్ తేనున్నదన్నారు. బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ రిజర్వేషన్ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని కొత్వాల అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీని ప్రోత్సహించాలని గెలిపించాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, బాలు నాయక్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, జమ్ముల రాజశేఖర్, వాసు మల్ల సుందర్రావు, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, గంధం నరసింహారావు, సాంబయ్య, మాలోత్ కోటి నాయక్, మస్నా శ్రీనివాసరావు, ఎస్ కె భాష, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, మురారి, పద్మ, కామాచారి, బానోతు బాలాజీ నాయక్, దారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య చౌదరి, పి వెంకటేశ్వర్లు,భూక్యా ప్రసాద్, బానోతు కుమార్, మాలోత్ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరు పట్టణ ప్రజలకు ఆషాడ మాస మహాకాళి బోనాలు శుభాకాంక్షలు

**జనసందేశం, జూలై 11....**
మండల కేంద్రంలోని పట్టణ ప్రజలకు ఆషాడ మాస మహంకాళి బోనాలు పండగ జరుపుకుంటున్న అన్ని కుల సంఘాలు మహంకాళి బోనాలు తీసి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి తెలియజేశారు ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా శాంతియుతంగా బోనాల ఉత్సవం జరుపుకోవాలని వర్షాలు సకాలంలో కురవాలని ఆ దేవుని ప్రార్థిస్తూ ప్రతి ఒక్క రైతు అందరూ బాగుండాలని కోరుకుంటూ ఆషాడ మాస మహాకాళి తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఇది మరియు జంట నగరాలు మరియు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కూడా జరుపుకుంటారు. ఈ పండుగ సాధారణంగా ఆషాడ మాసంలో వస్తుంది, మబోనాలురియు ఇది అమ్మవారికి, ముఖ్యంగా మహంకాళి అమ్మవారికి సమర్పించే ఒక పండుగ. అని ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి తెలియజేశారు



# తెలంగాణ హోంగార్డుల దయనీయ జీవితాలు






**- చట్టపరమైన సందిగ్ధత!!!....వేతనాల కోసం అంతులేని ఎదురుచూపులు**
**- వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**

**జనసందేశం, జులై 11....**
తెలంగాణ ప్రజల భద్రతకు అహర్నిశలు శ్రమిస్తున్న తెలంగాణ హోంగార్డులు నేడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. గత ప్రభుత్వం (కెసిఆర్ ముఖ్యమంత్రిగా)ఇచ్చిన హామీని అమలు చేయకపోవడంతో అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని ఉన్నట్లు హెూం గార్డ్స్, పోలీసులతో సమానంగా విధులను నిర్వర్తిస్తున్నా, వారికి కనీస భద్రత, చట్టపరమైన గుర్తింపు కొరవడటంతో సుమారు 16.460 మంది హెూంగార్డుల జీవితాలు అగమ్యగోచరంగా మారాయి. వేతనాల ఆలస్యం, ఉద్యోగ భద్రత లేమి, భవిష్యత్తుపై అలుముకున్న అనిశ్చితి వారిని మానసికంగా కుంగదీస్తోంది. తెలంగాణ వ్యాప్తంగా గత పాత నివేదికల ప్రకారం 24 వేల మంది హెూంగార్డ్స్ ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వాలు తగ్గిస్తూ వచ్చేసరికి, కానీ తాజా నివేదికల ప్రకారం సుమారు 16 వేల మంది హెూంగార్డ్స్ పనిచేస్తున్నట్టు తెలుస్తుంది. వారికి
ప్రతి నెలా ఐదో తేదీకి తమ బ్యాంకు ఖాతాల్లో జమ కావాల్సిన జీతాలు ఈసారి ఇంకా అందకపోవడం వారి కుటుంబాలను పెను ఆర్థిక కష్టాల్లోకి నెట్టింది. ఇంటి అద్దెలు, పాల బిల్లులు, దినపత్రికల బిల్లులు, కిరాణా సరుకులు, అత్యవసర వైద్య ఖర్చులు, ముఖ్యంగా తమ పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేక వారు సతమతమవుతున్నారు. ఇది కేవలం జీతం ఆలస్యం కాదు, అది వారి నెలవారీ బతుకుదెరువుకు సంబంధించిన ఒక పెను పోరాటం. ఈఎంఐలు సకాలంలో కట్టలేకపోవడం వల్ల బ్యాంకుల నుంచి వచ్చే అదనపు జరిమానాలు, చెక్ బౌన్స్‌లు వంటి సమస్యలు వారిని మరింత కలవరపరుస్తున్నాయి. నెలనెలా జీతం ఎప్పుడొస్తుందో తెలియని నిరీక్షణ, అప్పుల ఊబి, కనీస అవసరాలు కూడా తీర్చలేని నిస్సహాయత వారిని నిరంతరం వెంటాడుతున్నాయి. సమాజానికి రక్షణ కల్పించే తాము, తమ కుటుంబాలను పోషించుకోవడానికే రోజూ తంటాలు పడాల్సి వస్తోందని హెూంగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**గుర్తింపు లేని శ్రమ, దక్కని ప్రయోజనాలు:**
తెలంగాణ హెూంగార్డులు కేవలం ట్రాఫిక్ నియంత్రణకే పరిమితం కాలేదు. వారు బందోబస్తు విధులు, ముఖ్యమంత్రుల, ఇతర ప్రముఖుల పర్యటనలలో భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, అల్లర్ల నియంత్రణ, పండుగలు, సభలు, సమావేశాల నిర్వహణ, విపత్తు సహాయక చర్యలు, ఎన్నికల విధులు ఇలా అన్ని రకాల పోలీసు కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్నారు. కొన్ని సందర్భాల్లో, పూర్తి స్థాయి పోలీసు సిబ్బంది కొరత ఉన్నప్పుడు, హెూంగార్డులు అంతకంటే ఎక్కువ సమయం, శ్రమను వెచ్చిస్తున్నారు. పోలీసులు ఏ యూనిఫాంలో ఉన్నా, తాము అదే యూనిఫాంలో ఉండి, సమాన స్థాయిలో పనిచేస్తున్నా తమకు మాత్రం కనీస గుర్తింపు లేకపోవడం వారిని బాధిస్తోంది.వారికి వర్తించే చట్టాలు, నిబంధనలు వారిని పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదు. ఇది వారి దీర్ఘకాలిక భద్రతకు తీవ్ర విఘాతం కలిగిస్తోంది. హెూంగార్డ్స్ యాక్ట్, 1947 వంటి పాత చట్టాలు వారిని కేవలం "వాలంటీర్లు" లేదా "గౌరవ సేవకులు"గానే పరిగణిస్తాయి తప్ప, ప్రభుత్వ ఉద్యోగులుగా కాదని న్యాయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ చట్టపరమైన లోపమే వారికి పే స్కేల్, పీఆర్సీ (పే రివిజన్ కమిషన్), ప్రమోషన్లు, పెన్షన్, గ్రాట్యుటీ, ఉద్యోగ భద్రత వంటి ప్రాథమిక ప్రయోజనాలను దూరం చేస్తోంది.

**రెగ్యులరైజేషన్, ప్రమోషన్ల ఆశలు, ఆశల పల్లకిలోనే:**
చాలా కాలంగా హెూంగార్డులు తమను రెగ్యులరైజ్ చేయాలని, అంటే ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వాలు పలు సందర్భాల్లో ఈ విషయమై హామీలు ఇచ్చినా, ఆ ప్రక్రియ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. రెగ్యులరైజ్ అయితేనే వారు పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగుల ప్రయోజనాలను, భద్రతను పొందగలరు. ఇది వారి జీవితాల్లో స్థిరత్వాన్ని, భవిష్యత్తుపై నమ్మకాన్ని కల్పిస్తుంది.అంతేకాకుండా, హెూంగార్డుల నుంచి కానిస్టేబుల్ స్థాయికి ప్రమోషన్లు కల్పిస్తారనే ఆశలు వారిలో బలంగా ఉన్నాయి. దీర్ఘకాలంగా పోలీసు శాఖలో పనిచేస్తున్న అనుభవం, వారికి ఉన్న శారీరక సామర్థ్యం, విధుల పట్ల అంకితభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తగిన అవకాశాలు కల్పిస్తే, అది వారి కెరీర్‌కు ఊతమిస్తుంది. అయితే, ప్రస్తుత నిబంధనలు, చట్టాలు దీనికి అనుకూలంగా లేకపోవడం నిరాశకు గురిచేస్తోంది. పోలీసు శాఖలో వారి సేవలను గుర్తించి, తగిన అర్హతలున్న వారికి ప్రమోషన్ అవకాశాలు కల్పిస్తే, అది వారిలో నైతిక స్థైర్యాన్ని పెంపొందిస్తుంది, విధుల పట్ల మరింత నిబద్ధతను పెంచుతుంది.

**ఆరోగ్య భద్రత, బదిలీల సమస్యలు:**
ఆరోగ్య భద్రత విషయంలోనూ వారికి సరైన మద్దతు లేదు. ఇటీవల హెూంగార్డులకు హెల్త్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఆ ప్రక్రియ ఇప్పటికీ అమలులోకి రాలేదు. పనిచేస్తేనే జీతం, లేకుంటే జీతం రాకపోవడం వంటి అభద్రతా భావం వారిని నిరంతరం వెంటాడుతోంది. సెలవులు తీసుకున్నా, అనారోగ్యం పాలైనా జీతం కోల్పోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా, దూర ప్రాంతాల్లో పనిచేస్తున్న హెూంగార్డులను వారి స్వంత ప్రాంతాలకు బదిలీ చేయాలనే విజ్ఞప్తులు కూడా ఇంకా నెరవేరలేదు. తమ సొంత గూటికి చేర్చే ప్రస్తావన కూడా లేకపోవడంతో వారు కుటుంబాలకు దూరంగా ఉంటూ, చాలీచాలని జీతాలతో గడుపుతున్నారు. దీనివల్ల కుటుంబ సంబంధాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. పిల్లల విద్య, తల్లిదండ్రుల ఆరోగ్యం వంటి విషయాల్లో వారు తగిన శ్రద్ధ తీసుకోలేకపోతున్నారు.గత ప్రభుత్వం హెూంగార్డుల జీతాలను కొంతమేర పెంచినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం తమను ఏ విధంగా ఆదుకుంటుందో, తమ జీవితాలు ఎప్పుడు మెరుగుపడతాయని హెూంగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాలు సకాలంలో అందక, కనీస సౌకర్యాలు లేక, భవిష్యత్తుపై ఆశలు కోల్పోతున్న హెూంగార్డుల జీవితాల్లో ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్ర హెూంగార్డుల వ్యవస్థకు సంబంధించిన చట్టపరమైన లోపాలను సవరించి, వారికి తగిన గుర్తింపు, గౌరవం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టమవుతోంది. వారి నిరీక్షణకు ప్రభుత్వం ఎప్పుడు ముగింపు పలుకుతుందో వేచి చూడాలి.



# గంగమ్మకు మొక్కులు తీర్చుకుంటున్న మత్స్యకారులు

**జనసందేశం, జులై 11....**
సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల గ్రామంలోని పెద్దరెడ్డిపేట గ్రామంలో మచ్చ కారులు వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సింగూర్ మంజీరా ప్రాజెక్టు వద్ద గంగమ్మ దేవతకు మత్స్యకారులు వర్షాలు కురిసేల సింగూర్ ప్రాజెక్టు నిండుకుండలా నిండి మా గ్రామ రైతులు వ్యవసాయదారులు మత్స్యకారులు జీవనోపాధి కలగాలని మత్స్యకారులు కోరారు మొక్కరు మత్స్యకారులు గంగమ్మకు ప్రత్యేక పూజలు చేసి గ్రామస్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మత్స్యకారులు ప్రభుత్వమే అండగా ఉండాలని సకలంలో ప్రాజెక్టులో గ్రామ చెరువులు లో చేప పిల్లలు విడిచి ఆదుకోవాలని కోరారు టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా సింగూర్ ప్రాజెక్ట్ కి లక్షలాది చేప పిల్లలను వదిలి జీవనం గడిపే విధంగా ప్రభుత్వం కృషి చేసిందని వారు అన్నారు మున్ముందు రోజుల్లో ఈ ప్రభుత్వం కూడా మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు మంచి వర్షాలు కురిసే సింగూర్ ప్రాజెక్టు నిండు కుండల నిండితే రైతులు వ్యవసాయదారులు సుఖ సంతోషాలతో ఉంటారని గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మత్స్యకార సంఘం అధ్యక్షుడు నేతికృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆదుకున్న విధంగా ఈ ప్రభుత్వం కూడ మచ్చ కారులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి మాకు కావలసిన హెల్త్ ఇన్సూరెన్స్ మరియు మత్స్యకారులను ప్రభుత్వం గుర్తించి సకాలంలో ఆదుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా,బెస్త అంబు, నాదరి రాజు, ఉత్తరపల్లి శ్రీనివాస్, పట్నం ఆంజనేయులు, నదరి కృష్ణ, ఎర్ర రమేష్, నదరి లింగం, బెస్త బిచ్చప్ప, బెస్త సుభాష్, ఎండి జాంగిర్, బంగారు గాని సాయిలు, ఎర్ర వీరేశం, చాకలి గాలయ్య, ముస్తఫా, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా వర్ష వాస్ కార్యక్రమాలు: రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంధాములు



**జనసందేశం, జులై 11....**
తెలంగాణ రాష్ట్రం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం వర్ష వాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంధాములు అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా లో నిర్వహిస్తున్నా వర్ష వాస్ కార్యక్రమాల పనితీరుపై పరిశీలనకు వచ్చిన సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ఆయన అనంతరం మాట్లాడారు. మూఢనమ్మకాలను నమ్మకుండా భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తథాగత్ భగవాన్ బుద్ధుడు చూపిన సన్మార్గంలో నడవడానికి రాష్ట్ర ప్రజలను సమాయత్తం చేస్తున్నట్లు అందులో భాగంగానే జిల్లాల పర్యటన నిర్వహిస్తున్నామని అన్నారు. బుద్ధునితో నా ప్రయాణం అనే తెలుగు సాంస్కృతిక నాటకాన్ని ప్రజలు తప్పకుండా చూడాలని,ఆయన అన్నారు.అదేవిధంగా జిల్లాలో భారతీయ బౌద్ధ మహాసభ అధ్వర్యలో జరుగుతున్నా కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రం లోని గాయత్రి లాడ్జి లో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశంలో నిర్వహించారు.అంతకు ముందు జిల్లా కేంద్రానికి వచ్చిన భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంధాములు తోపాటు వచ్చిన జాతీయ ఉపా అధ్యక్షులు సూర్యప్రకాష్ ,బాలాజీ, సునీల్ లను జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తుకారాం,కోశాధికారి దుర్గం తిరుపతి,గౌరవ అధ్యక్షులు శ్యామ్ రావు,నాయకులు జయంత్ కుమార్,సంతోష్ , లక్ష్మణ్ ప్రశాంత్ అధితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ వారు వేదింపులు ఆపాలి

**- పోడు రైతులకి పట్టాలు ఇవ్వాలని సాగులో ఉన్న రైతులకి రైతు బంధువ ఇవ్వాలని**

**జనసందేశం, జులై 11....**
బూర్గంపాడు సోంపల్లి పంచాయతీ పరిధిలో బుడ్డ గూడెం గ్రామంలో పోడు రైతుల మీటింగు జరిగింది
ఈ కార్యక్రమానికి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య పాల్గొని గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, డిమాండ్ ఫారెస్ట్ అధికారులు జోక్యం ఉండకూడదని గత 35 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న బుడ్డ గూడెం ఆదివాసి గిరిజనులకు ఫారెస్ట్ వే దింపులు ఆపాలని ఆ పని ఎడల పెద్ద ఎత్తున గిరిజనతో ఐటీడీఏ పీవో ఆఫీసు ముందు ధర్నా ఆందోళన చేస్తామని తెలిపారు హెచ్చరించారు ఫారెస్ట్ వాళ్ళు ఆ ప్రాంతంలో నాన్ డ్రైవర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఊరు మధ్యలో ప్రభుత్వం భూమిని ఫారెస్ట్ భూమి అని చెప్పి గిరిజన లను మోసం చేస్తున్నారని అన్నారు, ఆ ప్రాంతంలో నాన్ ట్రేపుల భూమి చుట్టూ ఉంది మధ్యలో ఆదివాసి గిరిజనుల భూమిది అది ఫారెస్ట్ భూమి అని ఇబ్బందులకు గిరిజనలనూ ఇబ్బందులు పెడుతున్నారు చుట్టుపక్కల నాన్ ట్రబుల్ భూమి ఉంది ఒక పక్కన ఊరు ఉంది గిరిజల్ల భూమి లాక్కోవటా నికి ఫారెస్ట్ వాళ్లు కుట్ర పన్నుతున్నారని అది అర్థమవుతుంది అందుకోసం పెద్ద ఎత్తున ఐటీడీఏ ఆఫీసును ముట్టడి వేస్తామని ఈ కార్యక్రమంలో



సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, కుర్సు వెంకటేశ్వర్లు, మీడియం పుల్లయ్య, కుర్సు సైదమ్మ, శాంతమ్మ, మడకం నాగమణి,సోడే సీత, తాటి శాంతమ్మ, తాటి వీరభద్రమ్మ, మడకం సుశీల, కారం సుజాత ,తాటి విజయ్, తదితరులు పాల్గొన్నారు

# బాలశక్తి కార్యక్రమాన్ని హాజరైన

**- అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**
**- ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**

**ఇందూర్ వార్త ( ప్రతినిధి జాజోళ్ల ప్రకాష్ ) జులై 11**
నిర్మల్ జిల్లా :- తానూర్ మండలంలోని భోసి గ్రామంలో జెడ్పిఎస్ఎస్ పాఠశాల యందు ఏర్పాటు చేసిన బాలశక్తి కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ గారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య, ఆర్థిక, సామాజిక సామర్థ్యాలు, నైపుణ్యాలు పెంపొందించేందుకు బాలశక్తి కార్యక్రమం ప్రత్యేకంగా అమలుచేస్తునారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ వైద్య పరీక్షల నిర్వహణ నిరంతరం కొనసాగించాలని, వారికి హెల్త్ కార్డులు అందించాలని వైద్యాధికారులను సూచించారు.అనారోగ్య సమస్యలున్న వారికి ప్రత్యేక పోషకాహారం, మందులు అందించాలన్నారు. విద్యార్థుల పోషకులతో సమావేశాలు నిర్వహించి వారి ఆరోగ్య స్థితిగతులను తెలియజేయాలన్నారు. సీజినల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. పరీక్షల పట్ల భయాన్ని తొలగించేలా, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించేలా మానసిక నిపుణులతో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే గారు విద్యార్థుల తో కలిసి మద్యానా భోజన కార్యక్రమంలో పాల్గొన్నరు.అనంతరం బీసీ హాస్టల్ నీ సందర్శించి హాస్టల్ 27 లక్షల విలువ గల ప్రహరీ గోడకి అడిషనల్ కలెక్టర్ తో కలసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.సమావేశంలో అడిషల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో రామారావు, డీఎంహెచ్ఓ , జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాం గోపాల్, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, వైద్య బృందం,విద్యార్థులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

